RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 153 శనివారం మార్చి 29 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ప్రమాణ స్వీకార మహొత్సవానికి భారీగా తరలిరండి

# జగన్నాథం



**-నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకార మహొత్సవానికి భారీగా తరలిరండి ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న అతిరథ మహారధులకి స్వాగతం సుస్వాగతం. జగన్నాథం...**



మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:యాదవ కార్పొరేషన్ కు తిరుపతి టిడిపి బిసి నాయకులు మాజీ తుడా చైర్మన్ జి నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ గా ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారం మహొత్సవానికి పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ కుల సంఘ నాయకులు భారీగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 9 గంటలకు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం కు బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని రజక సంఘం, గాండ్ల సంఘం, యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం, వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘ నాయకులు హాజరు కావాలని బీసీ కార్పొరేషన్ లో రాష్ట్రంలో ఉన్నతమైన చైర్మన్ పదవిని మన తిరుపతి నాయకులు నరసింహ యాదవ్ కు రావడం మనకందరికీ ఆనందంగా ఉందని కనుక తిరుపతి జిల్లా నుంచి భారీగా తరలి వెళ్దామని పిలుపునిచ్చారు . తిరుపతి నుండి భారీగా బీసీ కుల సంఘ నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని టిడిపి నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి .జగన్నాథం పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్




శంకర్ యాదవ్ రాష్ట్ర యువత సంఘం అధ్యక్షులు,కోనంగి శ్రీ రాములు వడ్డెర సంఘం సాధికార కమిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, పొన్నా రవికుమార్ కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు,నాగేశ్వరరావునగర బీసీ కార్యదర్శి, సుబ్రహ్మణ్యం అలాగే జ్యోతి కుమార్, పట్టు సారీ సంఘం నాయకులు వంశీకృష్ణ పాండు పద్మశాలి తిరుపతిలో కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.